



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 302, పేజీలు - 08

గురువారం, మార్చి 20, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# 9 నెలల నిరీక్షణకు తెర



## - భూమీ మీదకు చేరుకున్న సునీతా విలియమ్స్ టీం

- సునీతా విలియమ్స్ ముఖంలో చెరగని చిరునవ్వు
- 9 నెలల తర్వాత తొలిసారి ఎర్త్ గ్రావిటీకి
- తెల్లవారుజామున 3.27 గంటలకు ఫ్లోరిడా సముద్ర తీరంలో ల్యాండైన డ్రాగన్ క్రూ
- అప్పటికే అక్కడ బోట్లతో సిద్ధంగా ఉన్న నాసా సిబ్బంది
- వ్యోమగాములను బయటకు తీసి జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలింపు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 9 నెలలు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమి మీదకు వచ్చారు. భారత సంతతికి చెందిన ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ లతో పాటు నిక్ హేగ్, రష్యన్ కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ లు స్పేస్ ఎక్స్‌కు చెందిన డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్‌లో ఫ్లోరిడా సముద్ర తీరంలో ల్యాండ్ అయ్యారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి మంగళవారం ఉదయం 8.15 గంటలకు వ్యోమగాముల మిషన్ ప్రారంభమైంది. రెండు గంటల అనంతరం అన్ డాకింగ్ ప్రక్రియ పూర్తయింది. దాదాపు ఉదయం 10.15 గంటల ప్రాంతంలో నలుగురు వ్యోమగాములు స్పేస్ ఎక్స్ డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్‌లో భూమికి బయలుదేరారు. 17 గంటల ప్రయాణం అనంతరం అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో బుధవారం వేకువజామున 3.27 గంటలకు స్పేస్ ఎక్స్ డ్రాగన్ క్యాప్సుల్ ల్యాండ్ అయింది.

వెంటనే ప్రొఫెషనల్ స్విమ్మర్ల, టెక్నీషియన్లు క్యాప్సుల్ ను సేఫ్ గా షిప్ లోకి చేర్చారు. వ్యోమగాములు ఒక్కొక్కరిని స్పేస్ క్రాఫ్ట్ క్యాప్సుల్ నుంచి టెక్నీషియన్లు బయటకు తీసుకొచ్చారు. సునీతా విలియమ్స్ క్యాప్సుల్ నుంచి బటయకు వచ్చి రిలాక్స్ గా కనిపించారు. 9 నెలలు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయినా, ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ సునీతా విలియమ్స్ ముఖంలో చిరునవ్వు చెదరలేదు. మనం సాధించాం అన్నట్లు ఆమె నవ్వుతూ కనిపించారు. క్యాప్సుల్ నుంచి వ్యోమగాములను బయటకు తీశాక నాసా ఏర్పాటు చేసిన సెంటర్ కు వీరిని తరలించారు. అక్కడ వీరికి కొన్ని రోజులపాటు ఈ వాతావరణానికి అలవాటు పడేందుకు ప్రత్యేక శిక్ష ఇవ్వనున్నారు. సముద్ర జలాల్లో దిగిన స్పేస్ ఎక్స్ స్పేస్ క్రాఫ్ట్ క్యాప్సుల్ ను మొదట ఇలా సురక్షితంగా షిప్ లోకి తీసుకొచ్చారు. అనంతరం వ్యోమగాములను ఒక్కొక్కరిని బయటకు తీసి, నాసా సెంటర్ కు తరలించారు.

# తెలంగాణ బడ్జెట్ రూ.3.04 లక్షల కోట్లు

- తెలంగాణ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 లక్షల కోట్లు
- శాఖలవారీగా కేటాయింపుల పూర్తి వివరాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ 2025-26 ప్రవేశపెట్టారు. 2025-26 బడ్జెట్ అంచనాలు ఇలా ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం వ్యయం 3,04,965 కోట్లు (3 లక్షల 4 వేల 965 కోట్ల రూపాయలు) కాగా, రెవెన్యూ వ్యయం 2,26,982 మూలధన వ్యయం రూ. 36,504 కోట్లు అని భట్టి విక్రమార్క వెల్లడించారు. పారదర్శకత, జవాబుదారీతనంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని అటు అభివృద్ధితో పాటు ఇటు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం అన్నారు. శాసనమండలిలో శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్డీపీ) 16,12,579 కోట్లు. గత ఏడాదితో పోల్చితే 10.1 శాతం వృద్ధిరేటు నమోదైంది. దేశ జీడీపీ 3 కోట్ల 31 లక్షల 3 వేల 215 కోట్ల రూపాలు కాగా, వృద్ధిరేటు 9.9 శాతం. తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3,79,751 (3 లక్షల 79 వేల 751 రూపాయలు ) కాగా, వృద్ధిరేటు 9.6 శాతం. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579, కాగా వృద్ధిరేటు 8.8 శాతం. దేశ తలసరి ఆదాయంతో

2లో..

## ఇండియన్ రిచెస్ట్ ఎమ్మెల్యేకు

# రూ.3400 కోట్లు ఆస్తులు

### - ధనిక, పేద ఎమ్మెల్యేలు జాబితా విడుదల చేసిన ఏడీఎస్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలోనే అత్యం ధనిక, పేద ఎమ్మెల్యేలు ఎవరో తెలిసిపోయింది. ముఖ్యంగా వీరిద్దరూ భారతీయ జనతా పార్టీకి చెందిన వారే కాగా ఒకరి వద్ద 3400 కోట్ల రూపాయలు ఆస్తులు ఉన్నాయి. మరొకరి వద్ద కేవలం 1700 రూపాయలు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. మరి అత్యధిక ఆస్తులు కల్గిన దేశంలోనే అత్యంత సంపన్న ఎమ్మెల్యే ఎవరు, అత్యంత పేద ఎమ్మెల్యే ఎవరో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఎమ్మెల్యేల ఆర్థిక, నేర, రాజకీయ నేపథ్యానికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ చేసిన విశ్లేషణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా దేశంలోనే అత్యంత ధనిక ఎమ్మెల్యేగా మహారాష్ట్రకు చెందిన బీజేపీ నేత పరాగ్ షా రికార్డు సాధించారు. ముంబయిలోని తూర్పు నియోజకవర్గం నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తుండగా మొత్తంగా రూ.3400 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు ఆయన వద్ద ఉన్నాయని తెలుస్తోంది.

2లో..

# చార్ సౌ బీస్ గ్యారంటీలు గోవిందా

### - బడ్జెట్ పై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బడ్జెట్ ప్రతిపాదనలపై భారత్ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు విమర్శలు సంధించారు. ఏ ఒక్క రంగానికి సమగ్ర బడ్జెట్ కేటాయింపుల్లేవంటూ మండిపడ్డారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన గ్యారంటీలకు ఎలాంటి నిధులు కేటాయించలేదని, ఇక వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించినట్టేనని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలపై అసెంబ్లీ ఆవరణలో మీడియా పాయింట్‌లో కేటీఆర్ మాట్లాడారు. భట్టి విక్రమార్క గంటన్నర పాటు సభలో బడ్జెట్‌పై సుదీర్ఘంగా ప్రసంగించారని, కేటాయింపులు మాత్రం జీరోగా తేల్చారని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇక గోవింద..

2లో..

# విద్యా విధానాన్ని వివాదం చేయొద్దు

### - అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పాఠశాలల హేతుబద్ధీకరణపై శాసన మండలిలో అధికార, విపక్షాల మధ్య వాడీవేడీ చర్చ జరిగింది.

2లో..

# ఐటీ నుంచి ఏఐ వైపు



### - బిల్ గేట్స్‌తో చంద్రబాబు భేటీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో బుధవారం భేటీ అయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు చంద్రబాబు బిల్ గేట్స్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరుకుంటోంది. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించిన అంశాలపై గేట్స్ ఫౌండేషన్, ఏపీ ప్రభుత్వం చర్చలు జరిగినట్లు తెలిసింది. మరోవైపు బిల్ గేట్స్‌తో సమావేశం వివరాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. బిల్ గేట్స్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందంటూ ట్వీట్ చేశారు. "బిల్ గేట్స్‌తో ఈరోజు అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం

2లో..

# హైడ్రా టార్గెట్

## పేద, మధ్య తరగతి ప్రజలు మాత్రమేనా.?

### - హైడ్రా తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) చెరువులు, ప్రభుత్వ భూములను అక్రమార్కుల బారినుంచి కాపాడేందుకు ఏర్పాటైన హైడ్రా పనితీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు స్పష్టం చేసింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. మీరాలం ట్యాంక్ పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులపై హైకోర్టులో పిటిషన్ వేశారు.

2లో..

# వివాదంలో స్మితా సభర్వాల్

### -నోటీసులు ఇవ్వాలనుకుంటున్న జయశంకర్ వర్శిటీ.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌ను అద్దెకారు వివాదం చుట్టుముట్టే

2లో..

## ఎస్సీ వర్గీకరణతో

# సామాజిక న్యాయానికి పునాది

- మంద కృష్ణతో మంచి సంబంధాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించామని వెల్లడి
- బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయానికి పునాది పడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఎస్సీ లీడర్లతో సీఎం భేటీ అయ్యారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 1960 లోనే ఉమ్మడి రాష్ట్రంలో దామోదరం సంజీవయ్య లాంటి దళితుడిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఆయన కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా న్యాయవాదితో సుప్రీం కోర్టులో వాదనలు వినిపించామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. న్యాయస్థానం తీర్పు ఇచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మానం చేశామన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం కూడా

2లో..

## ఆరు గ్యారెంటీలపై

# ఆశలు వదులుకునేలా బడ్జెట్

### - బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచిందన్న బండి సంజయ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా ఉందని కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. అబద్ధాల్లో, అప్పుల్లో, దోపిడీలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మించిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. కేటాయింపులకు, ఆచరణకు పొంతన లేని బడ్జెట్ ఇది అని విమర్శించారు. ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం కనీసం పది శాతం హామీలను కూడా అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఇదొక అసమర్థ ప్రభుత్వమని ఘాటుగా వ్యాఖ్యానించారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదని ఆయన అన్నారు.

2లో..

# తెలంగాణ బడ్జెట్ రూ.3.04 లక్షల కోట్లు

పోల్చితే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,74,172 ఎక్కువగా ఉంది.

**- తెలంగాణ బడ్జెట్ సమగ్ర స్వరూపం..**

తెలంగాణ వార్షిక బడ్జెట్ 2025 - రూ.3,04,965
రెవెన్యూ వ్యయం - రూ.2,26,982 కోట్లు
మూలధన వ్యయం - రూ.36,504 కోట్లు

**- శాఖలవారీగా కేటాయింపులు ఇలా..**

పౌరసరఫరాల శాఖ - రూ.5,734 కోట్లు
వ్యవసాయ శాఖ - రూ.24,439 కోట్లు.
విద్యా రంగం - రూ.23,108 కోట్లు
పశు సంవర్ధకం - రూ.1,674 కోట్లు
పంచాయతీరాజ్ శాఖ - రూ.31,605 కోట్లు
కార్మిక శాఖ - రూ.900 కోట్లు
మహిళా, శిశు సంక్షేమశాఖ - రూ.2,862 కోట్లు
బీసీల సంక్షేమం - రూ.11,405 కోట్లు
ఎస్టీల సంక్షేమం - రూ.17,169 కోట్లు
ఎస్సీల సంక్షేమం - రూ.40,232 కోట్లు
మైనార్టీ సంక్షేమం - రూ.3,591 కోట్లు
చేనేత రంగం - రూ.371 కోట్లు
ఐటీ రంగం - రూ.774 కోట్లు
పరిశ్రమల శాఖ - రూ.3,527 కోట్లు
నీటిపారుదల శాఖ - రూ.23,373 కోట్లు
అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ - రూ.17,677 కోట్లు
హైదరాబాద్ సిటి డెవలప్మెంట్ - రూ.150 కోట్లు
రోడ్లు భవనాల శాఖ - రూ.5907 కోట్లు
హెూం శాఖ - రూ.10,188 కోట్లు
అడవులు, పర్యావరణ శాఖ - రూ.1,023 కోట్లు
దేవాదాయ శాఖ - రూ.190 కోట్లు
యువజన సేవలు - రూ.900 కోట్లు
పర్యాటకం - రూ.775 కోట్లు
సమాచార సాంకేతికత - రూ.774 కోట్లు
క్రీడలు - రూ.465 కోట్లు
చేనేత - రూ.371 కోట్లు

అంతకుముందు బుధవారం ఉదయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బడ్జెట్ 2025-26 ప్రతులను ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అందించారు. తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి వార్షిక బడ్జెట్ ప్రతులను అందజేశారు. భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్లా శ్రీధర్ బాబు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు బడ్జెట్ ప్రతులను సమర్పించారు. తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి సైతం భట్టి విక్రమార్క మల్లు, శ్రీధర్ బాబు తదితరులు బడ్జెట్ కాపీలు అందజేశారు. అంతకుముందు తెలంగాణ వార్షిక బడ్జెట్ 2025-26 ను రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. అనంతరం అసెంబ్లీకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి బడ్జెట్ కాపీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఛీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , స్పెషల్ సెక్రెటరీ రామకృష్ణ రావు , సందీప్ కుమార్ సుల్తానీయ , తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రిచెస్ట్ ఎమ్మెల్యేకు
# రూ.3400 కోట్లు ఆస్తులు

అలాగే సంపన్న ఎమ్మెల్యేల జాబితాలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రెండో స్థానంలో ఉన్నట్లు కూడా ఏడీఎస్ వెల్లడించింది. అయితే ఇతడి వద్ద మొత్తంగా 1413 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు ఉన్నట్లు వివరించింది. ఇక అత్యంత పేద ఎమ్మెల్యేగా పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధారా రికార్డు సాధించారు. అయితే ఈయన ఆస్తుల విలువ కేవలం రూ.1700 మాత్రమే కావడం గమనార్హం.

**- అత్యంత ధనిక ఎమ్మెల్యేల్లో గుర్తించదగిన వ్యక్తులు వీళ్లే..**

- ఎన్.చంద్రబాబు నాయుడు (ఏపీ ముఖ్యమంత్రి) - రూ.931 కోట్లు
- వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి (ఏపీ మాజీ ముఖ్యమంత్రి) - రూ. 757 కోట్లు
- కేహెచ్ పుట్టస్వామి గౌడ (కర్ణాటక స్వతంత్ర ఎమ్మెల్యే) - రూ.1267 కోట్లు
- ప్రియాకృష్ణ (కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే) - రూ.1156 కోట్లు
- పి.నారాయణ (ఏపీ టీడీపీ ఎమ్మెల్యే) - రూ.824 కోట్లు
- వి.ప్రశాంతి రెడ్డి (ఏపీ టీడీపీ ఎమ్మెల్యే) - రూ.716 కోట్లు

టాప్ 10 అత్యంత సంపన్నుల ఎమ్మెల్యేల జాబితాలో ఏపీకి చెందిన నలుగులు ఎమ్మెల్యేలు ఉండగా టాప్ 20 అత్యంత సంపన్న ఎమ్మెల్యేలలో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ కూడా ఉన్నారు. అలాగే హిందూపూర్ ఎమ్మెల్యే ఎన్.బాలకృష్ణ సహా ఏడుగురు శాసన సభ్యులు కూడా ఉన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్లను ఏడీఆర్ పరిశీలించింది. 28 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 4092 ఎమ్మెల్యేల ఆర్థిక పరిస్థితి వారిపై ఉన్న కేసులను విశ్లేషించింది. దస్త్రాలు సరిగ్గా స్కాన్ చేయకపోవడం వల్ల 24 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించలేకపోయినట్లు ఏడీఆర్ చెప్పింది. అలాగే మరో 7 అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నట్లు వెల్లడించింది.

# చార్ సౌ బీస్ గ్యారంటీలు గోవిందా

గోవిందా అంటూ ఎద్దేవా చేశారు కేటీఆర్. ఆరు గ్యారంటీల ఊసే బడ్జెట్‌లో లేదని, వాటి గురించి మరిచిపోయినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి తిలోదకాలు ఇచ్చిందనేది బడ్జెట్ ప్రతిపాదనలతో స్పష్టమైందని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అనే మాటకు నేటితో పాతర వేసినట్టయిందని కేటీఆర్ మండిపడ్డారు. మహిళలకు ప్రతి నెలా 2,500 రూపాయల ఆర్థిక సహాయం కోసం ఉద్దేశించిన పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 2,500 రూపాయల ఆర్థిక సహాయం చేస్తామంటూ మహిళలకు హామీ ఇచ్చి,వాళ్లతో ఓట్లు వేయించుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు మహిళలు హతాశులయ్యేలా ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయింపుల్లేవని అన్నారు. వృద్ధులకు ప్రతి నెలా 4,000 రూపాయల పింఛన్ కోసం కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలేవని, 500 రోజుల తరువాత కూడా 4,000 పింఛన్ మొత్తం అమలు కావట్లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఇక 4,000 రూపాయల పింఛన్ ఇక రాదనే విషయం వృద్ధులకు అర్థమైందని చెప్పారు.

## విద్యా విధానాన్ని
# వివాదం చేయొద్దు

విధానాన్ని కాషాయీకరణ చేశారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు ఆరోపించగా మంత్రి లోకేశ్ ఘాటుగా సమాధానమిచ్చారు. వైఎస్సార్సీపీ పాలనలో లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు తరలివెళ్లారని స్పష్టం చేశారు. పాఠశాల విద్యను కాషాయీకరిస్తున్నారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు చేసిన వ్యాఖ్యలు శాసన మండలిలో తీవ్ర దుమారం రేపాయి.

విద్వేషాలు రెచ్చగొట్టేలా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలంటూ మంత్రి లోకేశ్ సహా టీడీపీ సభ్యులంతా పట్టుబట్టారు. హిందీని తప్పనిసరిగా నేర్చుకోవాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదని, మాతృభాషను ప్రోత్సహించాలని, కాపాడాలని మాత్రమే చెప్పిందని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ దశలో జోక్యం చేసుకున్న విపక్షనేత బొత్స సత్యనారాయణ పరిశీలించి రికార్డుల నుంచి తొలగించాలని మండలి ఛైర్మన్ను కోరడంతో వివాదం సద్దుమణిగింది. వైఎస్సార్సీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ బడులకు తరలిపోయారని విద్యాశాఖ మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై బొత్స అభ్యంతరాలను లోకేశ్ తిప్పికొట్టారు.

# ఐటీ నుంచి ఏఐ వైపు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఎలా సహకరించుకోవచ్చనే దానిపై చర్చించాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాలలో సేవలను మెరుగుపరచడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం గురించి చర్చించాం. స్వర్ణాంధ్రప్రదేశ్- 2047 విజన్ సాకారం చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం ఏపీ ప్రజలను శక్తివంతం చేయడంతో పాటుగా ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, ఆలోచనలు, మద్దతు అందించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. మరోవైపు కృత్రిమ మేధ రంగంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఒప్పందాల ద్వారా విద్య, ఆరోగ్యం, పరిపాలన, వ్యవసాయం,ఏఐ టెక్నాలజీపై ప్రభుత్వానికి గేట్స్ ఫౌండేషన్ సహకారం అందించనుంది. అలాగే విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేలా, అధునాతన సాంకేతికతలపై అవగాహన కల్పించేలా విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ ప్రభుత్వానికి సహకరించనుంది. పరిపాలనలో సులువుగా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా డేటా లేక్ అభివృద్ధి కోసం సాంకేతిక సహకారం అందించనుంది.

# ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్

విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు దారుణంగా ఉన్నాయని విమర్శించారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచిందని బండి సంజయ్ పెదవి విరిచారు.

**- రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిలా ఉంది: కూనంనేని సాంబశివరావు**

రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిలా ఉందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి వాటా వెళ్లడమే తప్ప కేంద్రం నుంచి నిధులు రావడం లేదని విమర్శించారు. రూ. 6 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టినా హామీలను నెరవేర్చే పరిస్థితి మాత్రం కనిపించడం లేదని అన్నారు. ఖర్చు పెట్టకుండా ఆదాయం వచ్చే రంగాలను అన్వేషించాలని ఆయన అన్నారు. జనాభాలో సగం మందికి బడ్జెట్ ఫలాలు అందేలా లేవని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయానికి పునాది

ఏర్పాటు చేశామని సబ్ కమిటీ సూచన మేరకు ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. వన్ మెన్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచ తప్పకుండా ఆమోదించామని వెల్లడించారు.

ఎస్సీ వర్గాలకు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడైనా న్యాయం చేయాలని బలంగా నమ్మానని రేవంత్ తెలిపారు. ఎస్సీల్లో గ్రూప్-1కు ఒక శాతం, గ్రూప్-2కు 9 శాతం, గ్రూప్-3కు 5 శాతం రిజర్వేషన్లు కల్పించామని స్పష్టం చేశారు. అతి తక్కువ జనాభా కలిగి అభివృద్ధి ఫలాలు ఆశించిన వారిని గ్రూప్-1లో ఉంచామన్నారు. రాహుల్ గాంధీ లేకపోతే వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే శక్తి తనకు వచ్చేది కాదని తెలిపారు. భవిష్యత్ లో న్యాయపరమైన చిక్కులు ఉండకూడదనే వన్ మెన్ కమిషన్ ఏర్పాటు చేశామని వన్ మెన్ కమిషన్ 199 పేజీల నివేదిక ఇచ్చిందని చెప్పారు. ఆనాడు వర్గీకరణ తీర్మానం పెట్టాలని డిమాండ్ చేస్తే వారిని సభ నుంచి సస్పెండ్ చేశారన్నారు. పదేళ్లలో పరిష్కారం కాని సమస్యకు మేం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే పరిష్కారం చూపామని రేవంత్ అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ సుప్రీం తీర్పు అమలు చేయలేదని కానీ తమ ప్రభుత్వం అమలు చేసే ప్రక్రియను మొదలుపెట్టామని వివరించారు. వందేళ్లలో ఎప్పుడూ లేని విధంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా మాదిగ బిడ్డ కుమార్ ను నియమించామని ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ ఖాసీంని నియమించామన్నారు. ఉన్నత విద్యామండలి, పబ్లిక్ సర్వీస్ కమిషన్, విద్యాకమిషన్ లలో మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిలబెట్టుకుంటేనే భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఆవేశం తగ్గించుకుని ఆలోచనతో పనిచేయాలని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలానే మరోవైపు మందకృష్ణతో ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. ఆయనతో వ్యక్తిగతంగా మంచి సంబంధాలు ఉన్నాయని రేవంత్ స్పష్టం చేశారు. తన కంటే మోడీ, కిషన్‌రెడ్డిని ఆయన ఎక్కువగా నమ్ముతున్నారని చెప్పారు.

# వివాదంలో స్మితా సభర్వాల్

అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమె ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్శిటికీ తన కారు అద్దె చెల్లింపు బిల్లులు పంపి డ్రా చేసుకున్నారని తాజాగా ఆడిట్ నివేదికలో తేలింది. కారుకు అద్దె పేరుతో ఆమె ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్శిటీ నుంచి రూ.61 లక్షల రూపాయలు బిల్లులు పెట్టి వసూలు చేసుకోవడంపై ఆడిట్ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఇటీవల జయశంకర్ వర్శిటీలో నిధుల దుర్వి నియోగం, అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేయిస్తోంది. ఈ విచారణలో స్మితాసభర్వాల్ కు రూ.61 లక్షలు చెల్లించినట్లుగా తెలింది.

**- కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు సీఎంవోలో కీలక బాధ్యతలు**

స్మితాసభర్వాల్ కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో సీఎంవోలో కీలకంగా పని చేశారు. కేసీఆర్ ఆమెకు నీటి పారుదల, ప్రాజెక్టులు వంటి శాఖల్ని అప్పగించారు. ఆమె చాలా సార్లు హెలికాప్టర్లలో కూడా వెళ్లి ప్రాజెక్టుల్ని చూసి సమీక్ష చేసి వచ్చారు. ఆమె జయశంకర్ వర్శిటీకి తన కారు బిల్లులు ఎందుకు పంపారన్నదానిపై స్పష్టత లేదు. యూనివర్శిటీ నిధుల్ని కారు అద్దె పేరుతో తీసుకోవడం అదీ కూడా భారీగా 61 లక్షలు కావడంతో ఈ విషయం ప్రభుత్వ వర్గాలతో పాటు అధికారవర్గాల్లోని హాట్ టాపిక్ గా మారింది. ఆమెకు నోటీసులు జారీ చేసి వివరణ అడిగి ఆ తర్వాత చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

**- జయశంకర్ వర్శిటీ నుంచి కారు బిల్లులు ఎందుకు తీసుకున్నారు.?**

స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి బిల్లులు జయశంకర్ యూనివర్సిటీకీ వెళ్లేవి. మంజూరు చేసేవారు. ఆడిట్లో ఈ బిల్లులు పై పరిశీలన చేస్తే అసలు అద్దెకు తీసుకున్న కారు ట్రావెల్స్ ది కాదని తేలడం మరింత వివాదాస్పదంగా మారే అవకాశాలు ఉన్నాయి. కనీసం టాక్స్ కట్టేది కాదని తేలింది. పవన్ కుమార్ అనే వ్యక్తి పేరు మీద పేరు ఉందని చెబుతున్నారు. ఇది వ్యక్తిగత వాహనం. వ్యక్తిగత వాహనం నిబంధనల ప్రకారం అద్దెకు ఇవ్వడం కుదరదు. ఆ కారును స్మితా సభర్వాల్ నిజంగానే అద్దెకు తీసుకున్నారా లేకపోతే అద్దె పేరుతో బిల్లులు మాత్రమే పెట్టుకున్నారా అనేది తేలాల్సి ఉంది. అదే సమయంలో అసలు జయశంకర్ వర్శిటీకి అ అవకాశం ఎందుకు ఇచ్చారన్నదానిపైనా నోటీసులు ఇచ్చి వివరణ తీసుకున అవకాశాలు ఉన్నాయి.

**- మిస్ వరల్డ్ పోటీలపై దృష్టి పెట్టిన స్మితా సబర్వాల్**

ప్రస్తుతం తెలంగాణ టూరిజం శాఖ బాధ్యతలను చూస్తున్న స్మితా సబర్వాల్ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణలో జరిగే విషయంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించేలా ఒప్పించారు. కేబినెట్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ పోటీల నిర్వాహకులకు అవసరమైన సాయం అందిస్తున్నారు. ఇప్పుడు ఆమెపై ఈ అద్దెకారు వివాదం రావడంతో వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## హైడ్రా టార్గెట్ పేద, మధ్య తరగతి ప్రజలు మాత్రమేనా.?

విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను హైకోర్టు ప్రశ్నించింది. హైడ్రా టార్గెట్ పేద, మధ్య తరగతి ప్రజలు మాత్రమేనా? ప్రముఖులకు ఈ రాష్ట్రంలో ప్రత్యేక చట్టం ఏదైనా ఉందా? అని నిలదీసింది. అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు కొందరిపైన మాత్రమే ఎందుకు వర్తిస్తున్నాయి? అని హైకోర్టు ప్రశ్నించింది. మియాపూర్, దుర్గం చెరువు పరిసరాల్లో అక్రమ నిర్మాణాల పరిస్థితి ఏమిటో స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. ఈ ప్రాంతాల్లో ఎంతమంది అక్రమంగా స్థలాలు ఆక్రమించుకున్నారు? ఏయే నిర్మాణాలు అనుమతులు లేకుండా నిర్మించబడ్డాయి? అనే అంశాలను తేల్చాని హైకోర్టు హైడ్రాను ఆదేశించింది. ప్రబల వర్గాలు, అధికార పరిధిలో ఉన్నవారికి హైడ్రా ఏమాత్రం నష్టం కలగకుండా ఉంటే సామాన్య ప్రజలపై మాత్రం కఠినంగా వ్యవహరించడమేంటని ప్రశ్నించింది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హైడ్రా పనితీరును సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. మీరాలం చెరువు పరిసరాల్లో ఆక్రమణలపై స్పష్టత కోసం ఉమ్మడి సర్వే చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని స్పష్టం చేసింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు హైడ్రాను ఆదేశించింది. తహసీల్దార్ జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ ఫాతిమా అనే మహిళ కోర్టును ఆశ్రయించగా విచారణ సందర్భంగా హైడ్రాపై హైకోర్టు ఈ మేరకు తీవ్రంగా స్పందించింది.

## యాదవ కమ్యూనిటీ హాల్
# ఏర్పాటు చేయండి

**మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన యాదవులు.**

**కమాన్ పూర్** రామగిరి మండలం కల్వచర్ల పరిధిలోని గోకుల్ నగర్ లో యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో కలిసి కల్వచర్ల గ్రామంలో సుమారు 200యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం మరియు ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నాము అని తెలుపుతూ కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్ వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ అర్జీ త్రి జనరల్ మేనేజర్ తో మాట్లాడటం జరిగింది. అలాగే తప్పకుండా యాదవ సోదరుల కోసం మినీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు అనంతరం మంత్రి గారిని యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కొయ్యడ కిష్టయ్య ,ఓర్రే సదయ్య,బనుక అంజయ్య, మేకల ఓదెలు,శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య,కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి పాల్గొన్నారు.

## హిజ్రా హత్య కేసు..
# ఎనిమిది బృందాలతో గాలింపు

**అనకాపల్లి** ఏపీలో మరో దారుణం జరిగింది. ఓ హిజ్రాను దుండగులు అత్యాచారం చేసి ముక్కలుగా నరికి చంపిన ఘటన అనకాపల్లి జిల్లా వెలుగు చూసింది. పోలీసులు ఓ గుర్తు తెలియని మహిళా మృతదేహన్ని స్వాధీనం చేసుకోగా..వారి విచారణ లో ఆమె దీప అనే హిజ్రా అని తేలింది.అనకాపల్లి డైట్ ఇంజనీరిం గ్ కాలేజ్ సమీపంలోఆమె శరీర భాగాలు లభించాయి.మిగతా భాగాల కోసం పోలీసులు గాలింపు చేస్తున్నారు. కాగా, నిందితుల కోసం 8 బృందాలు గాలిస్తున్నా యని అధికారులు తెలిపారు. ఘటనపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారం భించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు..

## ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాకు
# జాతీయ 'స్కోచ్ అవార్డు'

**ఒంగోలు** ప్రకాశం జిల్లాలో బాల్య వివాహాలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి బంగారు భవిష్యత్తు ఉన్న బాల్యానికి బాటలు వేసేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన కలెక్టర్ తమీమ్ అన్సారియాకు జాతీయస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించింది. బాల్య వివాహాల నివారణకై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తూ 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించి విజయం సాధించారు. త్వరలో ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ జాతీయ అవార్డును అందుకోనున్నారు. జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుల గణనబిల్లుల
# ఆమోదం చారిత్రాత్మకం

**- హామీల అమలులో చిత్తశుద్ధి చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- ఇందిరమ్మ రాజ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**- ఈ ఆనంద సమయాన గ్రామ గ్రామాన సంబరాలు నిర్వహించుకుందాం**

**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేసింది తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల ముందు కామారెడ్డి, చేవెళ్ల డిక్లరేషన్లలో ప్రకటించిన హామీలకు కట్టుబడి నేడు బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టబద్ధత చేసి కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతను చాటుకుందని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి చారిత్రాత్మక విషయాలను ఎప్పటికీ జ్ఞాపకం ఉండేలా గ్రామ గ్రామాన సంబరాలు చేసుకొని, ఆనందాన్ని ప్రతి ఇంటికి చేరవేసేలా కార్యక్రమాలను నిర్వహించుకుందాం.ఏఐసీసీ ఆదేశాల మేరకు జై బాబు, జై భీమ్, జై సంహిదాన్ అభియాన్ కార్యక్రమాలను కూడా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ ఆనంద వేళ గ్రామాల్లో బాణాసంచా కాల్చి, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకొని, ఇంటింటికి కరపత్రాలు పంచి, ఊర్లలో పండగ లాగా సంబరాలు నిర్వహించి, స్టేజీలు ఏర్పాటు చేసుకొని, సమావేశాలు నిర్వహించుకుని, ప్రెస్ మీట్ లు ఏర్పాటు చేసి ఈ బిల్లుల ప్రాముఖ్యతను అందరికీ తెలిసేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని మనస్ఫూర్తిగా సూచిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారంకే
# "పోలీస్ దర్బార్"

**- విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం**

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**రామగుండం :** రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ మరియు యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి.

మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఇవే..

## - ఈనెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు. - ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు.

**కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా)** పెద్దపల్లి జిల్లాలో పదో తరగతి పరీక్షలు ఈనెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో మొత్తం 207 పదవ తరగతి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఉండగా మొత్తం 41 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో 7403 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారు. పెద్దపల్లి జిల్లాలో 207 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఉండగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వివిధ మండలాల్లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు వివరాలు ఇలా ఉన్నాయి. ఇందులో అంతర్గాం మండలంలో 5, ధర్మారం మండలంలో 17, ఎలిగేడు మండలంలో 3, జూలపల్లి మండలంలో 10 కమాన్ పూర్ మండలంలో 3, మంథని మండలంలో 14, ముత్తారం మండలంలో 9, ఓదెల మండలంలో 7, పాలకుర్తి మండలం లో 11, పెద్దపల్లి మండలంలో 31, రామగిరి మండలంలో 12, రామగుండం మండలంలో 47, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 15, సుల్తానాబాద్ మండలంలో 23, మొత్తం ప్రభుత్వ మరియు ప్రైవేటు పదవ తరగతి వరకు గల పాఠశాలలో ఉన్నాయి. ఈ మొత్తం పాఠశాలలకు గాను 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 21 నుండి ప్రారంభమై ఏప్రిల్ నాలుగో తేదీ వరకు కొనసాగుతాయి. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగుతాయి. ఈనెల 21న ఫస్ట్ లాంగ్వేజ్, ఈనెల 22న సెకండ్ లాంగ్వేజ్, 24 న మూడవ లాంగ్వేజ్ ఇంగ్లీష్, 26న గణితశాస్త్రం, 28న పార్ట్ వన్ రసాయన శాస్త్రం, 29న జీవశాస్త్రం, ఏప్రిల్ 2న సాంఘిక శాస్త్రం, 3 తేదీన మెయిన్ లాంగ్వేజ్ పేపర్ వన్ సంస్కృతం మరియు అరబిక్,4వ తేదీన పేపర్ టు సంస్కృతం మరియు అరబిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలు మరియు ఆయా పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాసే విద్యార్థుల సంఖ్య ఇలా ఉన్నాయి. **ధర్మారం మండలంలో** జడ్పీహెచ్ఎస్ ధర్మారం 189, మోడల్ స్కూల్ ధర్మారం 193, జడ్పీహెచ్ఎస్ నంది మేడారం 180, జడ్పీహెచ్ఎస్ దొంగతుర్తి 79 సాంఘిక సంక్షేమ పాఠశాల మల్లాపూర్ ( జి)115, పాలకుర్తి మండలం లో జడ్పిహెచ్ఎస్ బసంత నగర్ 251, జడ్పీహెచ్ఎస్ జయ్యారం 97, అంతర్గాం మండలంలో జడ్పీహెచ్ఎస్ అంతర్గాం 170, రామగుండం మండలంలో జడ్పీహెచ్ఎస్ రామగుండం 220, జి జె సి రామగుండం 174, జడ్పీహెచ్ఎస్ ఎన్ టి పి సి జ్యోతి నగర్ 200, సచ్ దేవ హై స్కూల్ ఎన్ టి పి సి జ్యోతి నగర్ 189, గర్ల్స్ హై స్కూల్, గోదావరిఖని 200, సిద్దార్థ హై స్కూల్ గోదావరిఖని 150, కృష్ణవేణి హై స్కూల్ మార్కండేయ కాలనీ గోదావరిఖని 147, సింగరేణి సెక్టార్ 2 గోదావరిఖని231, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ గోదావరిఖని 240, సీక్రెట్ హార్ట్ హైస్కూల్ గోదావరిఖని 240, రామగిరి మండలంలో వాణి హై స్కూల్ సెంటినరీ కాలనీ 229, సింగరేణి హై స్కూల్ సెక్టార్ 3, 8వ కాలనీ 255, కమాన్ పూర్ మండలంలో 147, పెద్దపల్లి మండలంలో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్రగతి నగర్ పెద్దపల్లి 220, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పెద్దపల్లి అమర్ నగర్ 179, గాయత్రి విద్యానికేతన్ పెద్దపల్లి అమర్ నగర్ 167, ట్రినిటీ హై స్కూల్ ఏ సెంటర్ పెద్దపల్లి 200, సెంట్ ఆన్స్ హై స్కూల్ రంగంపల్లి 180, త్రినేటి హైస్కూల్ పెద్దపల్లి బి సెంటర్ 152, జి జె సి జూలపల్లి 243, జడ్పీహెచ్ఎస్ ఎలిగేడు 69, సుల్తానాబాద్ మండలంలోని గర్ల్స్ హై స్కూల్ సుల్తానాబాద్ 241, సెంట్ మేరీ స్ హై స్కూల్ సుల్తానాబాద్ 290, టి తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ గర్రెపల్లి 170, సోషల్ వెల్ఫేర్ గర్రెపల్లి 162, ఓదెల మండలంలో జెడ్పి జడ్పీహెచ్ఎస్ పోత్కాపల్లి 60, టి ఎస్ ఎం ఎస్ ఓదెల 152, జడ్పీహెచ్ఎస్ కాల్వ శ్రీరాంపూర్ 212, జడ్పీహెచ్ఎస్ కొలనూర్ 101, జడ్పీహెచ్ఎస్ కూనారం 59, టీఎస్ ఎంఎస్ ముత్తారం 183, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ మంథని 197, సోషల్ వెల్ఫేర్ సూరయ్యపల్లి మంథని 250, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు పరీక్షలను రాయడం జరుగుతుంది. దీని గాను ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## - బీసీ,ఎస్సి, రిజర్వేషన్ కేటాయింపు పై హుజురాబాద్ లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**హుజురాబాద్** బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకొని బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమైందని, దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయింపులో భాగంగా బుధవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏనాడు బీసీలను, ఎస్సీ రిజర్వేషన్లను,పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే బిసి రిజర్వేషన్ కేటాయించిందని అన్నారు. ఒక బీసీలకే కాకుండా ఎస్సీలకు కూడా రిజర్వేషన్ కేటాయించడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాలకు ప్రజా ప్రభుత్వం సమన్యాయం చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోగానే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏవైతే హామీలు ఇచ్చారో ఒక్కొక్కటిగా అన్ని నెరవేరుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలన్ని తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ తో రాష్ట్రంలోని బీసీలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి



**నర్సంపేట** వ్యవసాయ మార్కెట్లో పని చేసే హమాలి కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అఖిల భారత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ కు బుధవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం మాట్లాడుతూ, నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు, గత కొన్ని సంవత్సరముల క్రితం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వము, గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.అప్పటి నుండి నేటి వరకు అదే హమాలీ కార్మికులకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేయటం జరుగుచున్నదని,నూతనంగ సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు.వివిధ ముఠాలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు కొందరు 60 సంవత్సరములకు పైబడి వయస్సు మళ్ళీ నందున వారు హమాలీ పనులు చేయలేక హమాలీ పనిని మానుకోవటం, కొంతమంది కార్మికులు అనారోగ్యములతో మరణించటం, కొందరు హమాలీ పనుల నుండి వెళ్లిపోయి వేరే పనులు చేసుకోవడం జరుగుచున్నారు. వెళ్లిపోయిన కార్మికుల స్థానములలో ముఠామేస్త్రిలు కొత్త సభ్యులను చేర్చుకొని మార్కెట్లో జరుగుతున్న ఎగుమతులు దిగుమతుల పనులను వెళ్లదీయటం జరుగుచున్నదన్నారు.కార్డులు లేకుండ పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుండి రావలసిన బట్టలు, తదితర రాయితీలు పొంద లేకపోతున్నారని అన్నాడు. ఏదైనా ప్రమాదములు జరిగిన ఎలాంటి సహకారములు వ్యవసాయ మార్కెట్ నుండి అందడం లేదన్నాడు.వెంటనే మార్కెట్ చైర్మన్,మార్కెట్ కమిటీ కార్యదర్శి స్పందించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు,కూలీ కార్మికులకు సభ్యత్వము ఇచ్చి గుర్తింపు కార్డు అందజేయాలని డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు మంద మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు జనార్ధన్, కోశాధికారి బొల్లెన రమేష్, సంఘం నాయకులు ఇప్ప బాబు, ఎద్దు రాములు, రమేషు, రవీందర్, కుమారస్వామి, రాజు, వెంకన్న, సతీష్, వీరన్న, రాజాలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# దొంతి మాధవ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నర్సంపేట** ఎస్ సి వర్గీకరణ పై ఆమోదం తెలిపిన తెలంగాణ శాసనసభ, నేడు బి సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాశనసభలో బిల్లు పెట్టి ఆమోదించడంపై సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాశానసభ్యులు దొంతి మాదవ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నెక్కొండ అంబేద్కర్ సెంటర్లో పాలాబీషేకం చేశారు.ఈ సందర్భంగా మండల,పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ,గత దశాబ్దాల కాలంగా బీసీలను పట్టించుకోని ప్రభుత్వాలు ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ అక్టోబర్ భారత్ జూడో యాత్రలో భాగంగా బీసీ కులగణన చేసి వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని సూచించారని,మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావాగానే బీసీ కులగన నిర్వహించి ఈ రోజు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్ లో ఆమోదం తెలిపే విధంగా తెలంగాణ బీజేపీ ఎంపీలందరూ పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,నెక్కొండ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి భాను ప్రకాష్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్,కొత్తపెల్లి రత్నం, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాదటి శ్రీనివాస్,మైనార్టీ నాయకులు మహ్మద్ అన్వర్, మహ్మద్ షబ్బీర్, వనం యాకంతం,దూదిమెట్ల కొమురయ్య, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు,గై లక్ష్మణ్, రామారావు రాము,గణేష్,ఉసిల్లపాటి రాజు, బోడ ప్రవీణ్ కుమార్,సురేష్,మహ్మద్ అఫ్జల్,కొమ్ము దయాకర్,కొమ్ము కార్తిక్, బొల్ల శివకుమార్,ఎం డి మధర్,ఇడెంపాక అన్వేష్,ఉప్పల లక్ష్మన్,శ్రీనివాస్, ఉడుగుల అశోక్,మచ్చ వీరన్న, మోటం కిట్టు, కొత్తకొండ గణేష్, నేతుల సారంగం, మహ్మద్ పాషా, సంపత్,రమేష్,కకర్ల దర్గయ్య గౌడ్, తల్లపెల్లి చెన్న కేశవులు గౌడ్, దుడిమెట్ల రాజు, వంగల బాబు,రావుల రాజు గౌడ్,శరత్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి
- మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**మంథని** వరంగల్- మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంథని మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని, బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.?

అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి. మంజులతో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి తెలుగు ,ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యా బీసీ సంక్షేమానికి అరకొర నిధులు కేటాయింపు

**కరీంనగర్** రాష్ట్ర ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి విద్యా బీసీ సంక్షేమానికి అరకొరనిధులు కేటాయించడం బాధాకరమని బీసీసంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీ లో ప్రకటించిన బడ్జెట్ పై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని హామి ఇచ్చి ఇప్పుడేమో బడ్జెట్లో 7.5 శాతం నిధులు మాత్రమే కేటాయించారని తెలిపారు. కనీసం విద్యా రంగానికి 10 ,15 శాతం నిధులు కేటాయిస్తే బాగుండునని తెలిపారు. అలాగే రాష్ట్ర జనాభాలో అధిక సంఖ్యలో ఉండే బీసీ సంక్షేమానికి కూడా అరకొర నిధులే కేటాయించడం శోచనీయమని అన్నారు. ఈ బడ్జెట్లో బీసీ సంక్షేమానికి కేవలం 3.7 శాతం మాత్రమే కేటాంచడం బీసీల సవతి తల్లి ప్రేమ చూపడమే అని అన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు కనీసం 50 శాతం ఐదులు కేటాయించాలని బీసీల చాలా సందర్భాల్లో డిమాండ్ చేస్తున్నారు కానీ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెడుతుందని అన్నారు. ఈ బడ్జెట్ వల్ల గత మూడు సంవత్సరాల విద్యార్థుల ఫీజ్ బకాయిలకే సరిపోదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా బీసీ సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని బీసీ సంక్షేమ అనుబంధ సంఘాల తరుపున ఖండిస్తున్నామని వచ్చే బడ్జెట్లో కూడా ఇలాగే జరిగితే బీసీల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల రెండు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వండి

- జీతాలు ఇవ్వకుంటే పనులు బంద్ చేసి సమ్మెలోకి పోతాం
- టా యిలెట్స్ కడిగేందుకు స్కావెంజర్స్ ని నియమించాలి




**కరీంనగర్** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల రెండు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, లేదంటే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు పనులు బంద్ పెట్టి సమ్మెలోకి వెళ్తామని, కార్మికులతో బాత్రూం ఢ టాయిలెట్స్ పనులు చేపించవద్దని దీనికోసం స్కావెంజెర్ను నియమించాలని తదితర డిమాండ్స్ తో ఈ రోజు ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (టియుసిసి ) ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీర రెడ్డి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి సి జాతీయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ ఢ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ ప్లంబర్ కార్మికులు దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారని, కార్మికులకు జీతాళ్లు ఇవ్వకుండా కాంట్రాక్టర్, వైద్య అధికారులు ఇబ్బందులకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదని. కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేక సార్లు విన్నవించిన పెడచెవిన పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెండ్లకు బిల్ సాంక్షన్ చేస్తూ జీవో 29/03/2025 నెం. 694 ఇవ్వడం జరిగింది. జిఓ నెం 694 ఇచ్చి మళ్ళీ 330 బెండ్లకే బిల్ ఇవ్వడం వలన కార్మికులకు జీతాలు



పెండింగ్ లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏద్దావా చేశారు. ఈ సమస్యపై హైదరాబాద్ లోని డియంఇ కరీంనగర్ జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్ ఏజిల్ సంస్థ యజమాన్యానికి దరఖాస్తులు కూడా పెట్టినాము. అయిన కూడా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. తప్పని పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని ఏప్రిల్ 4 నుండి కార్మికులు పనులు బంద్ పెట్టి సమ్మెలోకి పోతారని తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ప్రభుత్వాసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, కార్యదర్శి పి.కళావతి కార్మికులు రాజు, అనిల్, బాలయ్య, మహేష్, మల్లేశం పాల్గొన్నారు.

# ప్రజలను వంచించే బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

## - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**చొప్పదండి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు బడ్జెట్ ఉంటుందని, ప్రజా అభివృద్ధి కొరకు బడ్జెట్ ఉంటుందని ప్రజలు హర్షించే బడ్జెట్ ఉంటుందని ఆకాంక్షించాము కాని ప్రజలను వంచించే హింసించే బడ్జెట్ లాగా ఉందని ఈ బడ్జెట్ ప్రజల నిరాశాజనకంగా ఉందని కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు 420 హామీలు మరిచిపోయారని అన్నారు.ఆరు గ్యారెంటీల ఊసేలేదని తులం బంగారం హామీని తుంగలో తొక్కారని అన్నారు. స్కూటీ పథకం, మహాలక్ష్మిని మరచిపోయిన పరిస్థితి నెలకొందని చెప్పారు.రైతాంగానికి సంబంధించిన అంశాలు అన్ని రంగాలను విశ్మరించారని తెలిపారు.ప్రజల సంక్షేమ బడ్జెట్ కాకుండా కార్యకర్తలకు పరిహారం పంచినట్టుగా పంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించడం మానేసి ప్రజలను మోసం చేసారని తెలిపారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేవలం ప్రజల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేసిన అభివృద్ధికి ప్రత్యేక పథకాలు చేపట్టి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనాటి సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తో ఎవరికి ప్రయోజనం లేదని స్పష్టం చేశారు.

# సిద్దిపేట జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగు 79 కేంద్రాల వద్ద

## 163 బిఎన్ ఎస్ ఎస్, 2023 సెక్షన్ అమలు

### - పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

**సిద్దిపేట** సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 21-03-2025 నుండి 4-04-2025 వరకు, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 79 పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ సెక్షన్ విదించనైనది, తేది 21-03-2025 నుండి 4-04-2025 వరకు ఉదయం 700 నుండి మధ్యాహ్నం 3:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ ప్రజలు గుమికూడా వద్దు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# డైరీ ఆవిష్కరించిన సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్వర్గీయ ప్రజా కవి గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్ ని కలిసి డైరీ -2025, క్యాలెండరు ను బహుకరించిన ఎస్ సి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్ బాబు, మహిళా అధ్యక్షులు కృష్ణవేణి స్టాలిన్, పద్మ, నగర అధ్యక్షులు గుంటి విజయ్ బాబు, కుర్మ మహేందర్, మిద్దెలింగం, చేరిప్యాల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బి సి బిల్లు ఆమోదం చారిత్రాత్మకం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ శాసన సభ శాసన మండలిలో బి సి బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ బి సి లకు విద్య ఉద్యోగాల్లో స్థానిక సంస్థ ఎన్నికలలో బి సి రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ తెలంగాణ శాసన సభ శాసన మండలిలో ఆమోదం పొందడం చారిత్రాత్మకమంటూ హర్షం వ్యక్తం చేస్తూ బి సి బిల్లు ఆమోదం కొరకు ప్రత్యేకంగా చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క , బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ , పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఇదే సమయములో బి సి బిల్లు ఆమోదముకు బేషరతు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీ నేతలకు తెలంగాణ గంగపుత్ర సంఘం, బి సి కుల సంఘాల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ బి సి బిల్లు తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పై అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలన్నారు.

## ఓయూలో విడుదల చేసిన సర్క్యులర్ ను వెంటనే వెనుకకు తీసుకోవాలి

**- జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి**



ఓయూ (ప్రశ్న న్యూస్) ఓయూ లో ఉద్యమాలను నిషేధిస్తూ విడుదల చేసిన సర్క్యులర్ ను తక్షణమే వెనుకకు తీసుకోవాలని ఓయూ ఉపకులపతి కుమార్ ను ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి,మార్పు కోసం జరిగిన ఉద్యమానికి ప్రతీక ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ఉద్యమాన్ని నిషేధిస్తే విద్యార్థుల గొంతు నొక్కినట్టే అవుతుందని, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ ను వ్యతిరేకించే విధానాలను వి సి కుమార్ మానుకోవాలని డిమాండ్ చేశారు. ఓయూ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి వైస్ ఛాన్సలర్ సమయం ఇవ్వాలని, సమస్యలపై విద్యార్థులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తే ఉద్యమాలు ఎందుకు ఉద్భృతం అవుతాయని ప్రశ్నించారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు జరిగాయని, ఇటువంటి అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా కొట్లడిన చరిత్ర ఓయూ విద్యార్థుల సొంతమని అన్నారు. ఓయూలో అప్రజాస్వామికంగా విడుదల చేసిన సర్క్యులర్ ను తక్షణమే వెనుకకు తీసుకోవాలి అని అన్నారు చేశారు,అరెస్ట్ అయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలి అని అన్నారు.

## పాలన అంటే రేవంత్ రెడ్డి

**- అభివృద్ధి అంటే రూరల్ ఎంఎల్ఏ ఆర్ భూపతి రెడ్డి**

**- ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని సితాయిపేట్ లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పదిలక్షల సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, అభివృద్ధి అంటేనే మా ఎమ్మెల్యే భూపతిరెడ్డి దానికి ఉదాహరణ సీతయ్య పేట గ్రామంలో పదిలక్షల సిసి రోడ్డు, అభివృద్ధి అంటే విద్యా వైద్యం రోడ్లు గత ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందో మీకు తెలుసు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిజాంబాద్ రూరల్ అభివృద్ధి కొరకు ఇరవై కోట్ల రూపాయల ఇంటర్నల్ సిసి రోడ్ల నిర్మాణం అందులో ధర్పల్లికి 5కోట్ల తో అభివృద్ధి బీసీలకు పెంచుతామని ఎలక్షన్లో మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో బీసీల సర్వే నిర్వహించి 28 శాతం ఉన్న బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ చేయాలని సభలో ఆమోదింపజేసి కేంద్ర గవర్నమెంట్ కు పంపించడం జరిగింది.ఇంకా ఇప్పుడు ఐదు కోట్ల నిధుల మంజూరు మండలంలో వాడి గ్రామానికి 20 లక్షలు,దమ్మన్నపేట్ గ్రామానికి25 లక్షలు,గోవిందపల్లి 10 లక్షలు, దుబ్బాకకు 45 లక్షలు నిధుల మంజూరు జరిగింది. దాంట్లో భాగంగా సితాయిపేట్ పదిలక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్,ఈ కార్యక్రమంలో సీతయపేట్ మాజీ సర్పంచ్ లోక్కిడి విజయ రాములు, జేసిబి సీను, అబ్దుల్ అమీద్, సురేందర్ గౌడ్,ఉప సర్పంచ్ నిశాంత్, ఆశన్న, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంక్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు పెట్టు అక్రమ నిర్మాణాలు కట్టు

## అధికారుల కనుసైగల్లో నే జోరుగా అక్రమ నిర్మాణాలు

- భారీగా అవినీతి సొమ్మును సంపాదించుకుంటున్న అధికారులు
- జిహెచ్ఎంసి ఆదాయమంతా మింగుతున్న వైనం
- అధికారులు సిబ్బంది కలిసి జిహెచ్ఎంసిని దోచుకుంటున్న కమిషనర్ పట్టిం ఏది.?
- ఒక్క నోటీసు ఇవ్వడం సెటిల్మెంట్ చేయడం



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో ఏసిపి పూర్తిగా విఫలం చెందారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు టౌన్ ప్లానింగ్ అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? అవినీతి చేస్తున్నారా.? అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. కాలనీ లోని పక్కింటి నెంబర్ 1-8-131 నుండి 143 నందు అక్రమ అంతస్తులతో ఓ భారీ అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం నోటీసులు జారీచేసి కూల్చేవేతలు చేయకుండా భారీ స్థాయిలో సెటిల్మెంట్ చేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు విధుల పట్ల పూర్తి బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తు జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయన్ని తమ జేబుల్లోకి నింపుకొంటూ కోట్లకు పడగలేత్తరన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ విధులు నిర్వహించే సిబ్బంది నోటీసులు జారీచేసి చర్యలు తీసుకోకుండా కాలక్షేపం చేస్తున్నారని ఉన్నత అధికారులు కూడా మేనేజ్ అయినారా.? అందుకే చర్యలు తీసుకోకుండా చోద్యం చూడడం పలు అనుమానాలకు తావిస్తోంది. బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సైతం అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని అందుకోసమే టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా నిర్మాణానికి ఓ రేటు కట్టి అందిన కాడికి దండుకోవడం జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి నిర్మాణం వద్ద ఆ నిర్మాణానికి సంబంధించిన పర్మిషన్ కాపీని జిరాక్స్ తీసి అంటించాలి కానీ ఈ పద్ధతినీ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్లు ఎక్కడ అమలు పరచడం లేదు ఎందుకంటే అక్రమ నిర్మాణానికి సంబంధించిన వాస్తవాలు ప్రజలకు తెలిసిపోతాయని టౌన్ ప్లానింగ్ ఏసీపీలు సెక్షన్ ఆఫీసర్లు చైన్ మెన్లు ఏకమై లంచాలు రావని నిర్ణయించుకొని అలా చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి నియమ నిబంధనలో ఉన్న పద్ధతులను కూడా పాటించకుండా భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నరన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను సైతం డిప్యూటీ కమిషనర్ పట్టించుకోవడంలేదని బేగంపేట సర్కిల్ పరిధిలో పాలన హస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పు లేదని కమిషనర్ కూడా పాలన చేయకుండా చేతులెత్తేసారా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైన బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఏసిపి, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ రవికిరణ్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ సీతాయపేట్ గ్రామంలో ముదిరాజ్ కళ్యాణ మండపం వద్దకు వెళ్లే రోడ్డులో పది లక్ష సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజు, ముందుగా సితాయి పేట గ్రామంలో ముదిరాజ్ కళ్యాణ వేదిక వద్దకు వెళ్లే దారి లో కొబ్బరి కాయలు కొట్టి సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు మాట్లాడుతూ ఎన్ ఆర్ ఈ జి ఏస్ పనుల కింద పది లక్షల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో మీకు అందరికీ తెలుసు అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా వచ్చిన తర్వాత రూరల్ నియోజకవర్గం 20 కోట్ల ఇంటర్నల్ సిసి పనులు దర్పల్లి 5కోట్ల నిధులు పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమ లో దర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజు, మాజీ సర్పంచ్ లొక్కిడి విజయ రాములు జేసిపి సీను, అబ్దుల్ మజీద్, సురేందర్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాంక్య నాయక్, అష్షన్న, నిశాంట్, గ్రామ శాఖ అధ్యక్షులు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5 నుంచి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు

ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట రామాలయం బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఏప్రిల్ 11న స్వామి వారి కళ్యాణం సందర్భంగా సీఎం ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారని చెప్పారు. భోజన వసతి, ప్రసాద వితరణ ప్రతి భక్తునికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## మాస్టారు.. మీరు సూపర్

**విజయవాడ :** విద్యార్థుల్ని క్రమశిక్షణలో పెట్టేందుకు ఓ గురు వినూత్న ఆలోచన చేశారు.. విద్యార్థులు చేసిన తప్పును తన తప్పుగా భావించి.. తనకు తాను శిక్ష వేసుకున్నారు. ఎంత చెప్పినా అల్లరి తగ్గించడం లేదని ఓ స్కూల్ హెడ్‌మాస్టర్ గుంజీలు తీశాడు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం, పెంట జడ్పీ హైస్కూల్ హెడ్‌మాస్టర్.. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులను హాజరుపర్చి వారితో స్టేజిపై నుంచి మాట్లాడారు. విద్యార్థుల ముందు సాష్టాంగ నమస్కారం చేసి, గుంజీలు తీశారు.ఆపై తాము కొట్టలేము, తిట్టలేము, ఏమి చేయలేము, మీ దగ్గర చేతకాని వారిలాగా చేతులు కట్టుకొని ఉండాల్సిన పరిస్థితి వచ్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చేస్తేనైనా విద్యార్థులు అల్లరి మాని బాగా చదువుకుని, మంచి మార్కులు తెచ్చుకుంటారనే ఉద్దేశంతో.. హెడ్‌మాస్టార్ ఇలా చేశారని స్కూల్‌లో టీచర్లు చెబుతున్నారు.పూర్వం పాఠశాలలో విద్యార్థులు అల్లరి చేయాలంటే వణికిపోయేవారు. మాస్టారు అక్కడి నుంచి వస్తున్నారంటే ఇక్కడి నుంచే జారుకునేవారు. విద్యార్థులను దండించినా పేరెంట్స్ బాధపడేవారు కాదు. పైగా ఇంకా ఎక్కువ దండించి దారిలో పెట్టమనేవారు. టీచర్ భయంతోనైనా పిల్లవాడి ప్రవర్తనలో మార్పు వస్తుందని ఆశపడేవారడు. కానీ ఇప్పుడు కాలంతో పాటు పాఠశాల విద్యార్థుల్లో, వారి తల్లిదండ్రుల్లో మార్పు వచ్చింది. బెత్తెం ఎత్తితే చాలు.. పేరెంట్స్ గొడవకు దిగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అల్లరి చేసే విద్యార్థుల చేత గుంజీలు తీయించాల్సిన ఉపాధ్యాయులే తమకు తాము శిక్షలు వేసుకోవాల్సిన దుస్థితి దాపురించిందని స్థానికులంటున్నారు.హెడ్‌మాస్టర్ వినూత్న ఆలోచనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఛీ వేదికగా హెడ్ మాస్టర్‌ను అభినందించారు. “విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చింత రమణ గారు పిల్లల విద్యా పురోగతి అంతంతమాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని?.విద్యార్థులను దండించకుండా, గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వచ్చింది. హెడ్మాస్టరు గారూ! అంతా కలిసి పనిచేసి, ప్రోత్సాహం అందిస్తే మన ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు. వారిని దండించకుండా అర్థం చేసుకునేలా మీ స్వీయక్రమశిక్షణ చర్య ఆలోచన బాగుంది, అభినందనలు. అందరం కలిసి విద్యాప్రమాణాలు పెంచుదాం. పిల్లల విద్య, శారీరక, మానసిక వికాసానికి కృషిచేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం” అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.

## ఉద్యోగులకు వాహనాల పంపిణీ

**హైదరాబాద్** నగరానికి చెందిన ముకుంద ఉద్యోగులకు వరాలు అందజేసింది. సంస్థ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 20 మంది ఉద్యోగులకు ద్విచక్ర వాహనాలు, ఇద్దరు ఉద్యోగులకు హై రేంజ్ కారులను అందజేశారు. బేగంపేటలోని కంట్రీ క్లబ్ లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో సంస్థ చైర్మన్ నరసింహారెడ్డి ఎండి నికిత రెడ్డిల చేతుల మీదుగా వాహనాలను అందజేశారు. ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహకంగా ఒక నెల వేతనంతో కూడిన చెక్కులను అందజేశారు. అనంతరం ఉద్యోగులందరికీ సంస్థ యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానించింది. ఉద్యోగులు చైర్మన్ నరసింహారెడ్డి నీ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులు లాంటివారని వారిని అన్ని విధాలుగా ఆదుకోవడం లో తమకు ఎంతో ఆనందం ఉంటుందని అన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఉద్యోగులు ఆనందంగా ఆడి పాడారు.

## ఈ నెల 20 న తిరుమల కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాక

**రేణిగుంట, మార్చి 18 :** ఈ నెల 20 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి, తిరుమల కు రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్.ఎస్. పేర్కొన్నారు. రేణిగుంట విమానాశ్రయం నందు జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు,ఎయిర్పోర్ట్ డైరెక్టర్ డి.భూమినాథన్ తో కలసి యాఎ లో ( ముందస్తు భద్రత లైజన్ ) భాగంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా ఎలాంటి చిన్న పొరపాట్లు కు తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను వంతం చేయాలన్నారు. ఈ నెల 20 న గురువారం రాత్రి 9.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుమల శ్రీపద్మావతి అతిథి గృహం చేరుకుంటారని తెలిపారు.,శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని అనంతరంతిరిగి మధ్యాహ్నం 2 గంటలకు తిరుమల నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రత్యేక డాక్టర్లు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు, ఫైర్ సేఫ్టీ,శానిటేషన్, కాన్వాయ్ వాహనాలు తదితరాల ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ లు రవిమనోహర్చారి,బి.నాగభూషన్ రావ్, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, , జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్పోర్ట్ అధికారులు,తహశీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థంతరంగా వాయిదా పడిన లోకో పైలట్ పరీక్షలు

**కాకినాడ** కేంద్ర ప్రభుత్వం లోని ఆర్ఆర్బీ ద్వారా ఈరోజు నిర్వహించనున్న లోకో పైలట్ పరీక్షలు అర్ధంతరంగా వాయిదా పడ్డాయి. పరీక్ష హాల్లోకి వెళ్ళిన మూడు గంటల తర్వాత సర్వర్లు పని చేయడం లేదంటూ ఆర్ ఆర్ బి పరీక్షలు వాయిదా వేసింది. మరలా ఎప్పుడు నిర్వహించేది తెలియజేయలేదు. ఈ పరీక్ష రాయడదనికి వివిధ రాష్ట్రాల నుండి పరీక్ష రాసేందుకు అభ్యర్థులు కాకినాడ చేరుకున్నారు. పరీక్షలు వాయిదా పడడంతో వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ముగిసిన విద్యుత్ ఉద్యోగుల క్రీడా పోటీలు

**హైదరాబాద్** తెలంగాణ ట్రాన్స్‌కో, డిస్కమ్ ఇంటర్ సర్కిల్ ఉమెన్స్ గేమ్స్ మరియు కల్చరల్ కాంపిటీషన్ (పురుషులు, మహిళల) జిల్లా స్థాయి విద్యుత్ ఉద్యోగులు కల్చరల్ ప్రోగ్రామ్స్ ముగిసాయి. మహిళాలు కోసం క్యారం బోర్డ్, చెస్, టేబుల్ టెన్నిస్, స్పోర్ట్స్ టోర్నమెంట్ నాలుగు రోజులు తోపాటు జరిగిన పోటీల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు ఎర్రగడ్డ ప్రభుత్వ తెలంగాణ జెన్కో ఆడిటోరియం లో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎండీ మహమ్మద్ ముషరాఫ్ అలీ ఫరూకి, చీఫ్ ఇంజనీర్ చక్రపాణి, సూపర్డెంట్ కరుణాకర్ బాబు హాజరుయ్యారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఉద్యోగం తో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. మహిళలకు విద్యుత్ ఉద్యోగులకు ఈ కార్యక్రమలు అటవీడుపు లాంటివి అని, వారానికి ఒక రోజు కేటాయించాలని అన్నారు. 4 రోజుల నుంచి జరుగుతున్న పోటీల్లో, తెలంగాణ రాష్ట్రం నుంచి క్రీడాకారులు హాజరై స్నేహపూరిత వాతావరణంలో ఈ క్రీడలు విజయవంతంగా జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం సీఎండీ మహమ్మద్ ముషరాఫ్ అలీ ఫరూకి ని మహిళ విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

## అంతర్ జిల్లా నేరస్తుడు అరెస్టు

**కాకినాడ** అంతర్ జిల్లా నేరస్తుడిని కాకినాడ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు... కాకినాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వివరాలు వెల్లడించారు. విశాఖపట్నం కు చెందిన చిటికెల నాగేశ్వరరావు గతంలో చైతన్య గోదావరి బ్యాంక్ లో ఉద్యోగం చేసేవాడని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేసేటప్పుడు ఆన్లైన్ బెట్టింగ్ ఇతర వ్యసనాలకు అలవాటుపడి సుమారు 900 గ్రాముల బంగారాన్ని అధికార దుర్వినియోగం చేశాడని ఆ బంగారంనికి సంబంధించి 40 లక్షలు బ్యాంకుకి కట్టాడని ఆడబ్బులు ఎలా సంపాదించాలని ఉద్దేశంతో ఇప్పటివరకు పలుచోరీలు చేశాడని.ఈక్రమంలో ముద్దాయి ఒక్కసారి లైఫ్లో పెద్దగా సెటిల్అవ్వాలని ఉద్దేశంతో బ్యాంకు లేదా,ఏటీఎంలు దగ్గర గన్ లతో బెదిరించి చోరీలు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఈక్రమంలో మాకు వచ్చిన సమాచారం కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అతని అరెస్టు చేసి నేరస్తు నుండి బీహార్ లో కొనుగోలు చేసిన రెండు పిస్టలను,17 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు..

## సొసైటీల ద్వారానే వరిధాన్యం

# కొనుగోళ్లు నిర్వహించాలి

**- ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ ను కలసి వినతిపత్రం అందజేసిన సొసైటీ చైర్మన్లు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ ను బుధవారం సొసైటీ చైర్మన్ లు, పాలకవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, సొసైటీ ల ద్వారానే వరి ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సంఘాల ద్వారానే న్యాయం జరుగుతుందని,అవినీతికి తావు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు జరిగాయని, వరి ధాన్యం కొనుగోళ్లు 15 సంవత్సరాలుగా సహకార సంఘాలే కొనుగోలు చేస్తున్నయన్నారు. 2010 సంవత్సరంలో అప్పటి మంత్రి శ్రీధర్ బాబు,ఎంపీ పొన్నం ప్రభాకర్ ల ప్రత్యేక చొరవతో సహకార సంఘాల ద్వారానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేశారని,అప్పటి నుండి ఇప్పటివరకు సంఘాల ద్వారానే వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇతర ఏజెన్సీ లతో వరిధాన్యం కొనుగోలు చేయిస్తారని మా దృష్టికి వచ్చిందని, ఏజెన్సీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు జరపకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో వేములవాడ ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, వివిధ మండలాల చైర్మన్లు బండ నర్సయ్య, కృష్ణ రెడ్డి, భాస్కర్ గౌడ్, బండి దేవదాస్, సల్మాన్ రెడ్డి ,రేగులపాటి కృష్ణదేవ రావు, రామ్మోహన్ రావు, తిప్పని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి

# పాలాభిషేకం నిర్వహించిన

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) బిసి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టి.. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ఆమోదం పొందడం అభినందనీయం. ఎన్నో ఏళ్లుగా చిరకాల కోరికగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అమలుకు ముందడుగు పడడం సంతోషకరం.ఈ చరిత్రత్మకు బిల్లు ఆమోదం ద్వారా అమరవీరుల ఆకాంక్ష నెరవేరేలా సామాజిక తెలంగాణ కు తెలంగాణ రాష్ట్రం పునాదులు వేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇంతటి సంతోషాన్ని పల్లెల్లో ఇంటింటికి చేరేలా పెద్ద ఎత్తున నెలరోజులపాటు సంబరాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, హత్నూర మండల అధ్యక్షులు క్రిష్ణ, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు అశోక్, మేఘమాల, నర్సాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్,రాధాకృష్ణ, రషీద్, నర్సాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్, సుధీర్ కుమార్ గౌడ్, ఆంజనేయులు, మోహన్ దాస్ గౌడ్, కృష్ణ గౌడ్, సందీప్ శ్రీశైలం యాదవ్,దశరత్ గౌడ్, నగేష్, కృష్ణ గౌడ్, రవి గౌడ్, సాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గ మాత అమ్మవారి దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంగా రాజగోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్లు, ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని కలెక్టర్ సంబంధిత తాసిల్దార్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగి భక్తులు దర్శనానికి ఏ రోజు ఎంత మంది వస్తున్నారు, మంగళ, శుక్ర, ఆదివారం భక్తుల రద్దీ, సౌకర్యాల గురించి కలెక్టర్ ఆలయ నిర్వాహకులు, తాసిల్దార్స్ ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భక్తులకు ఎండ నుండి ఉపశమనం కలిగించడం కొరకు త్రాగునీరు .చలువ పందిళ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగాలకు తీసుకురావాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సౌకర్యాలపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ ఆలయ సిబ్బంది ప్రసాద్ రెడ్డి, నరేష్ గౌడ్, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్ నిర్మాణంలో

# బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి

**- మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి**

**- మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మంథని ( ప్రశ్న న్యూస్) వరంగల్- మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టర్ మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంథని మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని, బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి. మంజులతో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి తెలుగు ,ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

# జరిగిన స్వామివారి రథోత్సవం

**- పట్టణ పురవీధులన్నీ సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ**

**- రథోత్సవంలో....ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**







వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీరాజరాజేశ్వర దేవస్థానంలో శ్రీ శివ కళ్యాణ మహోత్సవాలలో భాగంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి రథోత్సవం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారి రథం వేములవాడ పట్టణ పురవీధుల్లో శోభాయమానంగా శోభాయాత్రను నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళలు,ప్రజలు మంగళ హారతులతో,రథానికి దణ్ణం పెట్టుకొని, కొబ్బరికాయలు కొట్టి,స్వామివారి కృపకు పాత్రులయ్యారు. స్వామివారి ని దర్శించుకునేందుకు దారులన్నీ బారులు తీరారు. ఈ నేపథ్యంలో వేములవాడ పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా ఆలయ ఈఓ వినోద్,వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,పట్టణ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు,పలువురు పుర ప్రముఖులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రాజన్న సేవలో భాజపా ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బుధవారం బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు.స్వామివారి కి అత్యంత ప్రీతి పాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు.స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు ఆశీర్వదించగా ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు.

**- ఎమ్మెల్సీ అంజి రెడ్డికి ఘన స్వాగతం పలికిన బిజేపి శ్రేణులు**





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనార్థం కోసం పట్టణానికి విచ్చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి కి భాజపా పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, ఘనంగా స్వాగతం పలికారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి అప్లికేషన్ పెట్టుకోవాలని వారు కోరినారు



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంతో యువతి యువతకు బాసటఅవుతుందని, మంథని పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్వతి కిరణ్ ,పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు సహకరించిన, ఐటీ శాఖ శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతి కిరణ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తుంది, 3 లక్షల వరకు ఆర్థిక సహాయం ఆయా కార్పొరేషన్ల ద్వారా అమలు జరుగుతుంది . ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువ కులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకం ద్వారా స్వ యం ఉపాధి ద్వారా యువతీ యువకులు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికస్థితిగతులను మెరు గుపరుచు కునేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించాలని, ప్రభుత్వం నిర్ణయించింది . జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ పథకం అమలు జరుగుతుంది. మార్చి 17న రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంనీ ప్రారంభించింది. ఆర్థిక సహాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ యువకులు చేసుకున్న దరఖాస్తులను ఏప్రిల్ 6 నుంచి మే 31వరకు పరిశీలించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న లబ్దిదారుల జాబి తాను ప్రకటించడం జరుగుతుంది, మంథని పట్టణ, లోని యువతి యువకులు ఉద్యోగ, ఉపాధి, ఆర్థికంగా వారిని ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు,

## తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ తో

# అబ్దుల్ అజీజ్ భేటీ

**- తెలంగాణ నుంచి ఆంధ్ర కు రావాల్సిన 55 కోట్లను త్వరితగతిన బదిలీ చేయండి**

**- ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించిన పాత రికార్డులు అప్పగించండి**

**- త్వరలో ఇరు రాష్ట్రాల బోర్డ్ సభ్యులు కలిసి సమీక్షించి సమస్యను పరిష్కరిస్తాం**

**- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లోని నాంపల్లి నందు గల తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని తో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర విభజన లో భాగంగా భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2015లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వేర్వేరు వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ఉన్న డిపాజిట్లు, పెట్టుబడులు, నగదు నిల్వలను ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డుకు బదిలీ చేయాలని గెజిట్ లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన కోట్ల రూపాయల నిధులు, రాష్ట్రానికి సంబంధించిన పాత రికార్డులు ఇప్పటివరకు అప్పగించలేదని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు రావాల్సిన రూ. 55,49,44,123/- త్వరితగతిన బదిలీ చేయాలని కోరారు. అలాగే ఫైళ్లు, సర్వే పత్రాలూ, జిల్లాల వారీగా గెజెట్లూ, బోర్డు తీర్మానాల ప్రతులూ, పాత రికార్డులన్నీ తమకు అందచేయాలని కోరారు. దీని పై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రంజాన్ పండుగ తర్వాత ఇరు రాష్ట్రాల వక్ఫ్ బోర్డ్ చైర్మన్ లు, బోర్డ్ సభ్యులు, అధికారులు కలిసి సమీక్షించి ప్రణాళిక రూపొందించి ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు పంపి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఇరువురు చైర్మన్ లు నిర్ణయించారు.



# జామపళ్లు అమ్మే మహిళ

## నా మనసు గెలుచుకుంది : ప్రియాంకా చోప్రా

సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. SSMB29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ - రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం.రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్ ఒడిషాలో కంప్లీట్ చేసుకుంది. అయితే ఈ సినిమాలో నటిస్తున్న ప్రియాంకాచోప్రా షూటింగ్ అనంతరం న్యూయార్క్ నగరానికి బయలుదేరింది. వైజాగ్, ముంబై మీదుగా న్యూయార్క్‌కు బయలుదేరుతుండగా.. ప్రియాంకాకు జరిగిన ఒక ఆసక్తికర సంఘటనను ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. కారులో వైజాగ్ ఎయిర్‌పోర్ట్‌కి వెళుతుండగా.. రోడ్డు పక్కన జామపళ్లు అమ్ముతున్న ఒక మహిళ నాకు కనిపించింది. నాకు జామపళ్లు అంటే చాలా ఇష్టం. దీంతో ఆ మహిళ వద్ద ఆగి ఎంత అని అడిగాను ఆమె రూ.150 అని చెప్పింది. నేను 200 ఇచ్చాను. అయితే ఆమె దగ్గర చిల్లర లేకపోవడంతో మిగిలిన డబ్బు తన వద్దే ఉంచుకోమని చెప్పాను. కానీ ఆ మహిళ దాన్ని తీసుకోవడానికి నిరాకరించి.. చిల్లర ఇవ్వడానికి ప్రయత్నించింది. ట్రైంకి చిల్లరి లేకపోవడంతో వెంటనే వెళ్లి ఇంకో రెండు జామపళ్లు తీసుకువచ్చి నాకు ఇచ్చింది. ఈ విషయం నన్ను ఎంతగానో కదిలించింది. ఈ మహిళ జామపళ్లు అమ్ముతూ జీవనం సాగిస్తోంది. ఉచితంగా వచ్చేదానిని ఆమె కోరుకోలేదు. కష్టపడి పనిచేసే ఈ మహిళ నా మనసును గెలుచుకుందంటూ ప్రియాంకా రాసుకోచ్చింది.

# మల్టీస్టారర్‌కు అసలైన నిర్వచనం



మణిరత్నం దర్శకత్వంలో తాను నటిస్తున్న 'థగ్‌లైఫ్' సినిమా గురించి అగ్ర నటుడు కమల్‌హాసన్ ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. 'నాయగన్' వంటి కల్ట్‌క్లాసిక్ చిత్రాన్ని అందించిన ఈ ద్వయం 37 ఏండ్ల విరామం తర్వాత 'థగ్‌లైఫ్'తో ప్రేక్షకుల ముందుకురాబోతుండటం విశేషం. ఈ నేపథ్యంలో ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు కమల్‌హాసన్. ఈ చిత్రం ద్వారా మణిరత్నం మల్టీస్టారర్‌కు అసలైన నిర్వచనాన్ని అందించబోతున్నారని చెప్పారు. దక్షిణ, ఉత్తర భారతానికి చెందిన ప్రతిభావంతులైన నటీనటుల కలయికలో అద్భుతమైన కంటెంట్‌తో ఈ సినిమా రూపొందుతున్నదని తెలిపారు. "థగ్‌లైఫ్' నిస్సందేహంగా గ్రేట్ మల్టీస్టారర్ అవుతుంది. ఇందులో నటించేవారు తిరుగులేని స్టార్‌డమ్‌ను సంపాదించుకుంటారు. ఎందరో యువనటులు ఇందులో భాగం కావడం ఆనందంగా ఉంది. సినిమాలోని ప్రతీ పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుంది. తప్పకుండా ప్రేక్షకులు ఓ గొప్ప చిత్రాన్ని చూడబోతున్నారు' అని కమల్‌హాసన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాలో శింబు, త్రిష, నాజర్, జోజూజార్జ్, అశోక్ సెల్వన్, ఐశ్వర్యలక్ష్మి తదితరులు నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 5న విడుదల కానుంది.

## కల నిజమాయెగా..

# కోరిక తీరేగా..

ప్రస్తుతం బాలీవుడ్‌లో రష్మిక ప్రభ ఓ స్థాయిలో వెలిగిపోతున్నది. 'యానిమల్'తో యువతరానికి కలల రాణిగా మారిన రష్మిక.. ఆలిండియా రికార్డులు కొల్లగొట్టిన 'పుష్ప2'తో స్టార్ హీరోయిన్‌గా అవరించింది. ఇక 'ఛావా'తో నటిగా కూడా కితాబులందుకుంది. త్వరలో బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్‌తో కలిసి 'సికిందర్'తో రానుంది. ఈ సినిమా కూడా హిట్ అయితే.. ఇక రష్మికను బాలీవుడ్‌లో ఆపటం కష్టమే. ఇటీవల 'సికిందర్' షూటింగ్‌లో సల్మాన్‌తో తన అనుభవాలను మీడియాతో పంచుకున్నది రష్మిక. 'నేను చిన్నప్పట్నుంచీ సల్మాన్‌ఖాన్ అభిమానిని. ఆయనతో నటించాలనేది నా కల.



# సుశాంత్ మిస్టరీ థ్రిల్లర్



సుశాంత్ కథానాయకుడిగా ఓ మిస్టరీ థ్రిల్లర్ రూపొందుతున్నది. ఇంకా పేరు నిర్ణయించని ఈ సినిమా ఆయన కెరీర్‌లో 10వ సినిమా కావడం విశేషం. పృథ్వీరాజ్ చిట్టేటి దర్శకత్వంలో వరుణ్‌కుమార్, రాజ్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని మంగళవారం మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో రెండు డిఫరెంట్ లుక్స్‌తో ట్కస్టైలిష్‌గా సుశాంత్ కనిపిస్తున్నారు. పోస్టర్ డిజైన్ చేసిన తీరును బట్టి ఇది మిస్టరీ థ్రిల్లర్ మూవీ అని తెలుస్తున్నది. భీతిగొలిపే కారుచీకటి, గుడ్లగూబలు, రాబందులు.. పుర్రెలు, వీటిమధ్య సీరియస్‌గా చూస్తూ సుశాంత్.. ఆయన్నే చూస్తూ ఓ నల్ల పిల్లి.. ఇవన్నీ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ చిత్రానికి మాటలు, స్క్రీన్‌ప్లే: అనిరుధ్ కృష్ణమూర్తి, కెమెరా: వైవిబీ శివసాగర్, నిర్మాణం: సంజీవని క్రియేషన్స్.

## సినిమాలకి గుడ్ బై చెప్పిన

# నటి హేమ



నటి హేమ మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో తన నటనతో ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. ఒకప్పుడు హేమ అంటే ఆమె నటించిన క్యారెక్టర్స్ గుర్తుకు వస్తాయి. ఇప్పుడు అయితే డ్రగ్స్ కేసూ.. ఇతర వివాదాలు.. అవి ఇవీ గుర్తొస్తుంటాయి . హేమ 'అతడు' సినిమాలో బ్రహ్మానందంతో కలిసి చేసిన కొన్ని సీన్స్‌కి జనాలు పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకున్నారు. నటి హేమ ఎన్ని సినిమాలు చేసినా కూడా.. అతడు సినిమా గురించే అడుగుతుంటారు. అయితే అలాంటి పాత్రలు ఎప్పుడుచేస్తారు హేమా గారూ అని అడగగా, అలాంటి పాత్రలు కాదు.. అసలు ఇకపై ఎలాంటి పాత్రలు చేయనంటూ పెద్ద షాక్ ఇచ్చింది నటి హేమ.

## చేయనని చెప్పనుకానీ..

# అలా అయితే చేస్తా..

'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.



# ఏసుకోండ్రా మీమ్స్.. చేసుకోండ్రా రీల్స్..



బ్లాక్ బస్టర్ 'మ్యాడ్'కి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్కేర్' సినిమా వస్తున్నది అనగానే సినిమాపై అంచనాలు ఆకాశంలో కూర్చున్నాయి. దీనికి తగ్గట్టే ఇటీవలే విడుదలైన టీజర్ కూడా విశేషంగా ఆకట్టుకున్నది. ఈ టీజర్‌లో సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి. అలాగే.. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతిరెడ్డి పాటలు కూడా జన బాహుళ్యంలో బాగా వినిపిస్తున్నాయి. తాజాగా మూడో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'వచ్చార్రోయ్..' అంటూ సాగే ఈ పాటను కె.వి.అనుదీప్ రాయగా, భీమ్స్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. 'ఏసుకోండ్రా మీమ్స్.. చేసుకోండ్రా రీల్స్.. రాసుకోండ్రా హెడ్ లైన్స్.. ఇది మ్యాడ్ కాదు.. మ్యాడ్ మ్యాక్స్' వంటి పంక్తులతో అందరూ పాడుకునేలా ఈ పాట సాగింది. ప్రధాన పాత్రధారులు నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం ఈ పాటలో ఓ రేంజ్‌లో అల్లరి చేశారు. ఆసక్తికరమైన కథనంతో కడుపు చెక్కలు చేసి హాస్య సన్నివేశాలతో ఈ సినిమా అలరిస్తుందని దర్శకుడు కల్యాణ్‌శంకర్ చెబుతున్నారు. ప్రియాంక జవాల్కర్, మురళీధర్ గౌడ్, కె.వి.అనుదీప్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో రెబా మోనికా జాన్ ప్రత్యేకగీతంలో సందడి చేశారు. ఈ నెల 28న విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: శామ్‌దత్ ఐఎస్‌సీ, సమర్పణ: సూర్యదేవర నాగవంశీ, నిర్మాత: హారిక సూర్యదేవర, సాయిసౌజన్య, నిర్మాణం: సితార ఎంటైర్టైన్మెంట్స్ అండ్ ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్.

## బదిలీపై వెళ్తున్న రూరల్ తహశీల్దార్

# సుజాతకు ఆత్మీయ వీడ్కోలు

**- శాలువాతో ఘన సన్మానం.. రాజన్న చిత్రపటం అందజేత**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండల తహశీల్దార్ సుజాత సాధారణ బదిలీల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల తహశీల్దార్ గా వెళ్తున్న సందర్భంగా సిబ్బంది శాలువాతో సన్మానించి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ మంచితనం,క్రమశిక్షణ కు మారుపేరుగా రూరల్ తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన 15 మాసాల కాలంలోనే అనూహ్యంగా రూరల్ మండల ప్రజలకు క్షేత్రస్థాయిలో ఉత్తమ సేవలందించి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ లీలారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలు, అంజాద్, సీనియర్ సహాయకులు శశి, ఏ.ఎస్.ఓ.రవళి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న సేవలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ ఎం.డి. : కాత్యాయని



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కాత్యాయని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, తదితర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షణీయం

**- వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా బుధవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తిప్పాపురం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,తిప్పాపూర్ బస్టాండ్



నుండి వేములవాడ పురవీధులలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి, వేములవాడలో అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షణీయమని,మిఠాయిలు పంచి, ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమరయ్య,నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్,పుల్కం రాజు, కొలకాని రాజు, అక్కనపల్లి నరేష్,గుర్రం తిరుపతి,దుర్గం పరశురాం, నాగుల మహేష్,కుమ్మరి శేఖర్,లింగంపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ మీ సేవను

# ఐటి శాఖలో కలుపుతాం



శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ కూడలియందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన మీసేవ ఆపరేటర్లు నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మీ సేవను ఐటి శాఖలో కలుపుతామని హామీ ఇచ్చిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని మీసేవ ఆపరేటర్లు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం ఎంతో శ్రేయస్కరం

**- "వన్ నేషన్-వన్ ఎలక్షన్" ను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో బుధవారం వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన "వన్ నేషన్-వన్ ఎలక్షన్" కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో శాసన సభ, లోక్ సభ ఎన్నికలు ఒకే సారి నిర్వహించడం వల్ల రాష్ట్ర, దేశ వృధా ఖర్చులు తగ్గి అభివృద్ధి దిశగా ముందుకెళ్లేలా వెసులుబాటు ఉంటుందని, ఈ నేపథ్యంలో "వన్ నేషన్-వన్ ఎలక్షన్" కార్యక్రమం గురించి క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ జమిలి ఎన్నికలను స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1947- 1967 వరకు దేశంలో మొత్తం ఒకేసారి ఎన్నికలు జరిగాయని, అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎమర్జెన్సీ సమయం అనంతరం నిలిపివేశారన్నారు. జమిలి ఎన్నికల కోసం ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలియజేయాలని పిలుపనిచ్చారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గారిపెల్లి ప్రభాకర్ మాట్లాడుతు ఈ వర్క్ షాప్ ద్వారా ప్రతీ బిజేపి కార్యకర్త సహకరించి, ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మర్త సత్తయ్య,మాజీ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, వైభవ్ బాలరాజు, వివేక్ రెడ్డి, శ్రీనివాస్, మనోజ్, యశ్వంత్, సాయి, శ్రీనివాస్, లక్ష్మీరాజం, రాహుల్, లక్ష్మణ్, శేఖర్, వెంకటేష్, నరేష్, మల్లేశం యాదవ్, శ్రీకాంత్,అన్ని బూత్ ల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలకు పోటీలు దోహదపడుతాయి

**- అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ : ప్రభాకర చారి**

**- సృజన టెక్ ఫెస్ట్ లో ప్రతిభ చాటిన విద్యార్థుల కు ప్రిన్సిపాల్ ప్రశంసలు**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలం,అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మంగళవారం(18.03.2025) హైదరాబాద్ లో నిర్వహించిన "రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్" కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పోటీపడగా,అగ్రహారం పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రాజెక్టులను న్యాయనిర్ణేతలు వీక్షించి కళాశాల విద్యార్థి బి. సాయి కృష్ణ బృందం ప్రదర్శించిన "ఎన్.ఎస్.ప్రో వైర్లెస్ ఎలక్ట్రికల్ వెహికిల్ చార్జర్" ప్రాజెక్టును ద్వితీయ బహుమతికి ఎంపిక చేశారు. దీనికి ప్రాజెక్ట్ గైడ్ గా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లెక్చరర్ తోట రాజు వ్యవహరించారు. ప్రిన్సిపాల్ పి. ప్రభాకరాచారి, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ శాఖాధిపతి ఎన్. రవీందర్ ద్వితీయ బహుమతికి ఎంపికైన ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన తృతీయ సంవత్సరం విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రభాకర చారి ప్రశంసిస్తూ,"విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి,నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని" , "విద్యార్థుల ప్రయోగాత్మక జ్ఞానం,భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందుతూ దేశ అభివృద్ధికి తోడ్పడతాయని" తెలిపారు.

# రేవంత్ అసమర్థ పాలనకు నిదర్శనం ఈ బడ్జెట్

**- ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర**

**- యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు**

**- - తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్**

**- - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. అందులో భాగంగా బడ్జెట్ లో రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని, తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి, అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందాన్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆయన విమర్శించారు.

## ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలాధ్యక్షులు : వకులాభారణం శ్రీనివాస్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) గత 30 సంవత్సరాలుగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఉపకులాల వారు ఎదురుచూస్తున్న ఏబిసిడి వర్గీకరణను శాసన సభ సమావేశంలో పార్టీలకతీతంగా జెండాలు ,ఎజెండాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ఏకాగ్రీవంగా ఆమోదం తెలియజేసిన నేపథ్యంలో,జోడో పాదయాత్రలో భాగంగా తెలంగాణలో పర్యటించిన రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కులగణన ఎస్సీ వర్గీకరణను నెరవేరుస్తానని చెప్పిన విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇచ్చిన హామీలకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిల్లు ఆమోదం కావడం పట్ల వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభారణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు యావత్ తెలంగాణ ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లను కేటాయించడంపై బుధవారం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలో మండలంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి, టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వట్టెంల గ్రామం నుండి చెక్కపల్లి వరకు ర్యాలీగా వచ్చి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్,వేములవాడ రూరల్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నేదురి రమేష్, యూత్ మండల అధ్యక్షులు రోమాల ప్రవీణ్ ల్, సోయనేని కరుణాకర్,ఓబీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం, డైరెక్టర్ పాలకుర్తి పరశురాం, మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి, దానె కొమురయ్య,శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్మ రాధాకృష్ణ ,శ్రీనివాస్ రెడ్డి, గుడిసె శంకర్,మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఎడపల్లి అనీల్,ఎర్ర నాయక్,సమల్ల భాస్కర్,రాజు,ఎడపెల్లి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా

**సంబంధిత తాసిల్దార్లు జవాబు దారితనంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) బుధవారం. కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి పెండింగ్ ప్రజావాణి సమస్యలు, ధరణి సమస్యలు, ప్రభుత్వ భూములను పరిరక్షించుట, రికార్డ్ మేనేజ్మెంట్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు పారదర్శక రెవెన్యూ పాలన అందించాలనే లక్ష్యంతో ముందుకు పోవాలని, ధరణి స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు తీసుకుని కార్యాలయానికి వచ్చినప్పుడు సముజాయించి సమాధానం ఇస్తూ ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే భావన వారిలో కలిగే విధంగా చూడాలన్నారు.

ప్రతి తాసిల్దార్ ఆఫీస్ లో రికార్డులు భద్రపరిచేలా చర్యలు చేపట్టాలన్నారు సమయపాలన తప్పనిసరి అని తాసిల్దార్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయాలను. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ప్రజా సమస్యల లక్ష్యంగా జవాబుదారీతనంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో యూనస్ మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

